06ATP27_06ATP27.qxd 18-04-2023 PM 10:22 Page 1



## వారసత్వ కట్టడాల సంరక్షణ బాధ్యత యువతదే..!

**-ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా॥జి.రామకృష్ణ**



కార్యక్రమంలో మాట్లాడుతున్న కళాశాల ప్రిన్సిపాల్ డా॥జి.రామకృష్ణ

**ఉరవకొండ, ఏప్రిల్ 18 ప్రభాతవార్త :** భారతదేశానికి ఘనమైన వారసత్వ సంపద ఉందని వాటి సంరక్షణ బాధ్యత యువతదేనని ప్రిన్సిపాల్ డా॥జి.రామకృష్ణ పిలుపునిచ్చారు. పట్టణంలోని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం చరిత్ర విభాగాధిపతి డా॥కరణం సుధాకర్ ఆధ్వర్యంలో ప్రపంచ వారసత్వ దినోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డా॥జి.రామకృష్ణ మాట్లాడుతూ ఏ దేశానికి లేని సంస్కృతి, సంప్రదాయాలు, ఆచారాలు, వాటిని ప్రతిబింబింపజేసే అనేక కట్టడాలు మన సొంతమన్నారు. వీటితోపాటు ప్రకృతిపరమైన అనేక ప్రదేశాలు ఉన్నాయని తెలిపారు. ఇంతటి విశిష్టత ఉన్న వాటిని సంరక్షిస్తూ వాటి గొప్పతనాన్ని ప్రపంచానికి చాటి చెప్పాల్సిన అవసరం, ఆవశ్యకత ఉందన్నారు. కరణం సుధాకర్ మాట్లాడుతూ ప్రాంతీయస్థాయి చరిత్ర, కళలు, సంప్రదాయాలను విశ్వవ్యాప్తం చేయాలని విద్యార్థులకు సూచించారు. బూదగవిలోవున్న రాతి చిత్రాలు ఉరవకొండ ప్రాంత చారిత్రక నేపధ్యాన్ని వేల సంవత్సరాల వెనుకకు తీసుకెళ్తాయని ఇలాంటి చారిత్రక ప్రదేశ సంరక్షణ చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందని తెలిపారు. అధ్యాపకులు సిరాజ్ ఆలీఖాన్, శివశంకర్ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో లేపాక్షి ప్రపంచ వారసత్వ సంపద జాబితాలో చేరుతుందని అన్నారు. మన వారసత్వ సంపదపట్ల ముందు చూపుతో మెరుగైన సంరక్షణ చర్యలు ప్రభుత్వం, ప్రాంతీయ సంస్థలు, ప్రజలు చేపట్టాలని సూచించారు.

## మోపిడి మహిళా పోలీస్ ఉమాకు ఉత్తమ సేవా అవార్డు

**-డీఐజీ ఆర్.ఎన్.అమ్మిరెడ్డి చేతుల మీదుగా అందుకున్న మహిళా పోలీస్**



మోపిడి మహిళా పోలీస్ ఉమాకు జ్ఞాపిక, సర్టిఫికేట్ అందిస్తున్న డీఐజీ ఆర్.ఎన్.అమ్మిరెడ్డి. చిత్రంలో జిల్లా ఎస్పీ కె.శ్రీనివాసరావు తదితరులు

**ఉరవకొండ, ఏప్రిల్ 18 ప్రభాతవార్త :** మండల పరిధిలోని మోపిడి గ్రామ మహిళా పోలీస్ ఉమా ఉత్తమ సేవా అవార్డు అందుకున్నారు. జిల్లా కేంద్రంలోని పోలీస్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో అనంతపురం రేంజ్ డీఐజీ ఆర్.ఎన్.అమ్మిరెడ్డి ఉమాకు జ్ఞాపికతోపాటు ప్రశంసాపత్రాన్ని అందించారు. ఈ ఏడాది జనవరి 3వ తేదీన రాత్రి 9 గంటల సమయంలో మోపిడి గ్రామానికి చెందిన బోయ రామాంజినేయులు ద్విచక్రవాహనంపై వెళుతూ పట్టణ శివారు భారత్ పెట్రోల్ బంకువద్ద అనంతపురం-బళ్లారి 42వ నంబర్ జాతీయ రహదారిలో జరిగిన రోడ్డు ప్రమాదం మృతి చెందిన విషయం తెలిసిందే. అయితే కేసు నమోదు అయిన 15 రోజులులోగా 5 లక్షల వరకు వైఎస్సార్ బీమా మొత్తం మృతుడి భార్య శ్యామల బ్యాంకు ఖాతాలో నేరుగా జమ చేయించడంతో మహిళా పోలీస్ ఉమా కీలకపాత్ర పోషించారు. తక్షణ సాయం అందించిన రోజు నుండే మహిళా పోలీస్ బాధిత కుటుంబంకు వేగంగా పూర్తిస్థాయిలో బీమా అందేలా చూడటంలో సమర్థవంతంగా వ్యవహరించగా రాష్ట్రంలోనే తొలిసారిగా రోడ్డుప్రమాద మృతుని నామినీకు బీమామొత్తం అందించబడిందని పోలీసు ఉన్నతాధికారులు గుర్తించారు. దీంతో ఆమె సేవలను గుర్తించి అవార్డు ప్రధానంచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ కె.శ్రీనివాసరావు, అదనపు ఎస్పీ నాగేంద్రుడు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## నష్టపోయిన రైతుకు ప్రభుత్వం పరిహారం ఇచ్చి ఆదుకోవాలి

**-వై.రాంపురంలో అగ్నిప్రమాదంలో దగ్ధమైన అరటితోట పరిశీలనలో సీపీఐ నాయకులు**



అగ్నిప్రమాదంలో దగ్ధమైన అరటి తోటను పరిశీలిస్తున్న సీపీఐ నాయకులు

**ఉరవకొండ, ఏప్రిల్ 18 ప్రభాతవార్త :** అగ్నిప్రమాదంలో పంటనష్టపోయిన రైతు శివకుమార్‌ను ప్రభుత్వం పరిహారం అందించి ఆదుకోవాలని సీపీఐ అనుబంధ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కేశవరెడ్డి, సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి మల్లికార్జున, సహాయ కార్యదర్శి మనోహర్, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గోపాల్, నియోజకవర్గ అధ్యక్షులు సుల్తాన్, ఉపాధ్యక్షులు నాగరాజు డిమాండ్‌చేశారు. ఉరవకొండ మండలపరిధిలోని వై.రాంపురం గ్రామంవద్ద గల సర్వే నంబర్ 286లో రైతు శివకుమార్ సాగు చేయగా సోమవారం మధ్యాన్నం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా దగ్ధమైన అరటితోటను మంగళవారం వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2 ఎకరాల్లోని 2వేలకుపైగా అరటి చెట్లు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా దగ్ధం అయ్యాయన్నారు. చేతికందిన పంట నోటి కందకుండా పోగా 6 లక్షల రూపాయలు నష్టపోవాల్సి వచ్చిందన్నారు. రైతుకు నష్టపరిహారం అందించకపోతే పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు.

## జగనన్నే మా భవిష్యత్తు. .



స్టిక్కర్లు అతికిస్తున్న సచివాలయ కన్వీనర్

**అగళి, ఏప్రిల్ 18 ప్రభాతవార్త :** జగనన్నే మా భవిష్యత్తు అనే కార్యక్రమాన్ని వైఎస్ఆర్ పార్టీ నాయకులు మండలంలో విస్తృతంగా చేపట్టారు. రాష్ట్ర వ్యాప్తంగా వైఎస్ఆర్ పార్టీ ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. ఇరిగేపల్లి, ఇరిగేపల్లి గొల్లహట్టి గ్రామంలో ప్రతి ఇంటి వద్దకు వెళ్లడం, వైఎస్ఆర్ ప్రభుత్వం చేసిన సంక్షేమ అభివృద్ధి గురించి వివరించడం, గత ప్రభుత్వానికి, ఈ ప్రభుత్వానికి తేడాను తెలియజేయడం, మిస్డ్ కాల్ ఇవ్వడంతోపాటు ముఖ్యమంత్రి జగన్ స్టిక్కర్‌ను కూడా ఇళ్లకు వేస్తున్నారు. రాబోయే ఎన్నికల్లోకూడా వైఎస్ జగన్‌ను ముఖ్యమంత్రిని చేయాలని వారు ఆకాంక్షించారుమీ కార్యక్రమంలో సచివాలయాల కన్వీనర్ శివన్న మండల ఉపాధ్యక్షులు గాయత్రి హేమంత్, రమేష్, లింగరాజు, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి తీవ్రగాయాలు



ప్రమాదంలో విఆర్ఒ గాయపడిన దృశ్యం

**గుత్తి, ఏప్రిల్ 18 ప్రభాతవార్త :** గుత్తి పట్టణ శివారు ప్రాంతంలోని 44వ జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. కరిడికొండకు చెందిన కుళ్లాయిస్వామి అనే విఆర్ఒ పెద్దవడుగూరులో విధులు నిర్వహించుకుని స్వగ్రామానికి వెళుతుండగా ఎదురుగా వచ్చిన మోటర్‌సైకిల్ ఢీ కంది. ఈ సంఘటనలో విఆర్ఒతో పాటు గంగన్న, మారెన్నలు తీవ్రంగా గాయపడ్డారు గాయపడిన వారిని స్థానికంగా చికిత్స అనంతరం కర్నూల్‌కు తరలించారు. ఈ సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## వైసీపీ పార్టీని వీడి 100 మంది తేదేపా పార్టీలోకి చేరిక..



పచ్చ కండువా కప్పి తేదేపాలోకి ఆహ్వానిస్తున్న మాజీ ఎమ్మెల్సీ గుండుమల

**మడకశిర టౌన్, ఏప్రిల్ 18 ప్రభాత వార్త :** తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రాష్ట్ర తేదేపా ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామికు మడకశిర నియోజకవర్గ కోఆర్డినేటర్‌గా ప్రకటించడంతో ఐదు మండలాలకు సంబంధించిన వైసీపీ కార్యకర్తలు దాదాపు 100 మంది దాకా వైసీపీ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వారికి మాజీ ఎమ్మెల్సీ గుండుమలతిప్పేస్వామి పచ్చకండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్న వారు వార్డు మెంబర్ గంగప్ప, మాజీమెంబర్ లక్ష్మినరసప్ప, ప్రకాష్, ఆదిమూర్తి బజ్జప్ప హనుమంతరాయప్ప గోపాలప్పలు మాట్లాడుతూ.. వైసీపీ ప్రభుత్వం వచ్చి నాలుగు సంవత్సరాలు గడుస్తున్నా మడకశిర నియోజకవర్గంలో మాత్రం అభివృద్ధి సూన్య మన్నారు. గతప్రభుత్వంలో మాజీఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి చేసిన అభివృద్ధిని చూసి ఆకర్షితులై వైసీపీ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలోకి చేరామన్నారు. మడకశిర నియోజకవర్గం అభివృద్ధి కావాలంటే మరల తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలన్నారు. మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో మడకశిర అభివృద్ధి జరుగుతుందనాన్రు. ఈ కార్యక్రమంలో తేదేపా నాయకులు సుబ్బారెడి ,డ మాజీ సర్పంచు నారాయణగౌడ్, మండల కన్వీనర్ లక్ష్మినారాయణ, హరినాథ్‌రెడ్డి, రామప్ప, గోపాలప్ప, వెంకటమ్మ, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అవినీతి బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దింపాలి

**- కెపిసిసి అధ్యక్షులు డికె.శివకుమార్**



నామినేషన్లు వేస్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి హెచ్‌వి.వెంకటేష్

**పావగడ, ఏప్రిల్ 18 ప్రభాతవార్త :** కర్ణాటక రాష్ట్రంలో అవినీతి బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దింపాలని కెపిసిసి అధ్యక్షులు డికె శివకుమార్ పిలుపునిచ్చారు. మేలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా పావగడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి హెచ్‌వి వెంకటేష్ మంగళవారం నామినేషన్ దాఖలు చేస్తున్న కార్యక్రమంలో పాల్గొని గురు భవనం నుంచి శని మహాత్మా సర్కిల్ వరకు రోడ్ షో నిర్వహించి అక్కడ ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అవినీతికి అంతు లేకుండా పోయిందని తీవ్రంగా విమర్శించారు. నిత్యావసర సరుకుల ధరలు పెరిగి సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. బిజెపి ప్రభుత్వం వచ్చిన తర్వాత కమిషన్ ఇవ్వనిదే ఏ పని జరగదని విమర్శించారు. ఇది 40 శాతం కమీషన్ బిజెపి ప్రభుత్వం అని తీవ్రంగా విమర్శించారు. జెడిఎస్ పార్టీకి అధికారాన్ని కట్టబెడితే దురుపయోగానికి పాల్పడిందని అధికారాన్ని కాపాడుకోలేక పోయిందని విమర్శించారు. జెడిఎస్ పార్టీకి చెందిన దాదాపు 25 మంది ప్రముఖ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు తెలిపారు. అంతేకాక బిజెపి ప్రభుత్వంలో ఉప ముఖ్యమంత్రిగా పని చేసిన జగదీష్ శెట్టర్, లక్ష్మణ సవది నాయకులు కూడా కాంగ్రెస్ పార్టీలో చేరారని తెలిపారు. మే 10న జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి హెచ్‌వి వెంకట్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి రఘువీరారెడ్డి మాట్లాడుతూ.. మడకశిర నియోజకవర్గంలో శ్రీరామరెడ్డి వాటర్ ప్రాజెక్టు ద్వారా సాగునీటిని అందించిన విధంగా పావగడ నియోజకవర్గానికి త్రాగు, సాగునీటిని వాటి పనులు కూడా జరుగుతున్నాయని వాటిని పూర్తి చేయాలంటే మరోసారి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని సూచించారు. ఇంద్రస్టీయల్ తెచ్చారని అది పూర్తి క ఆవాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని ఈ ఎన్నికల్లో హెచ్‌వి వెంకటేష్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా మాజీ ఎంపి చంద్రప్ప, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సురేష్‌బాబు, బ్లాక్ క ఆంగ్రెస్ రూరల్ అధ్యక్షులు రామాంజినప్ప, ఎగువపల్లి నాని, శంకర్‌రెడ్డి తదితరులు ఉన్నారు. దాదాపు 20 నుంచి 25వేల మంది దాకా ప్రజలు పాల్గొన్నారు.

## తేదేపా రాష్ట్ర అధ్యక్షులును కలిసిన మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి



అచ్చంనాయుడుని ఘనంగా సన్మానిస్తున్న నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుండుమల తిప్పేస్వామి

**మడకశిర టౌన్, ఏప్రిల్ 18 ప్రభాతవార్త :** కడప జిల్లా కేంద్రంలో జరుగుతున్న జోన్-5 సమావేశంలో భాగంగా రాష్ట్ర తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కింజరపు అచ్చంనాయుడు మర్యాద పూర్వకంగా కలిసిన మడకశిర నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా గుండుమల తిప్పేస్వామి పూర్తి నాయకత్వ బాధ్యతలు ఇచ్చిన సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు కింజరపు అచ్చంనాయుడు ఘనంగా శాలువాతో సన్మానించారు. తేదేపా ఉపాధ్యక్షులు, మడకశిర నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, రాష్ట్ర కార్యదర్శి డా.శ్రీనివాస్‌మూర్తి, అగళి జడ్పిటిసి ఉమేష్ పాల్గొన్నారు.

## చలివేంద్రాన్ని ఏర్పాటు చేసిన తహశీల్దారు



చలివేంద్రాన్ని ఏర్పాటు చేసిన దృశ్యం

**అగళి, ఏప్రిల్ 18 ప్రభాతవార్త :** ఎండ వేడిమి అధికంగా ఉండటంతో వివిధ పనుల నిమిత్తం తహశీల్దారు కార్యాలయానికి వచ్చే ప్రజల కోసం తహశీల్దారు జీలాని చొరవ తీసుకుని కార్యాలయం వద్ద చలివేంద్రాన్ని మంగళవారం ఏర్పాటు చేశారు. దాన్ని తహశీల్దారు ప్రారంభించారు. పచ్చని కొబ్బరి గెరలను వేసి, కుండలను ఏర్పాటు చేసి వాటిని ఇసుకలో పెట్టి నీటిని అందులో పోశారు. చల్లని నీటిని సేవించి సేద తీరాలని ఆమె ఆకాంక్షించారు. చలివేంద్రం ఏర్పాటు సందర్భంగా డిప్యూటీ తహశీల్దారు సుబ్బారావు పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ గుర్రన్న, నరసింహమూర్తి, విఆర్ఓలు కుమారి, మంజుళ, వరలక్ష్మి, లావణ్య, దొడ్డేగౌడ్, నాగరాజు, మూర్తి, రంగరాజు, కార్తిక్, జీవన్ తదితరులు ఈ చలివేంద్రం ఏర్పాటు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## దివ్యాంగుల నూతన కార్యాలయం నిర్మాణానికి ఎంపిపి ఆర్థికసాయం



ఆర్థిక సాయం చెక్కు అందచేస్తున్న దృశ్యం

**విడపనకల్లు, ఏప్రిల్ 18 ప్రభాతవార్త :** మండలంలోని దివ్యాంగుల నూతన కార్యాలయం నిర్మాణం కోసం మండల ఎంపిపి కరణం పుష్పావతి 10 వేల రూపాయల ఆర్థికసాయం అందచేశారు. మంగళవారం ఏఐటియుసి నియోజకవర్గం నాయకులు ఎంబి చెన్నరాయుడు దివ్యాంగుల సమావేశంలో దివ్యాంగుల నాయకులకు 10 వేల రూపాయల చెక్కును అందచేశారు.

## చిక్కబల్లాపూర్ అసెంబ్లీ బిజెపి ఎన్నికల ఇన్‌చార్జ్‌గా జిఎం శేఖర్ ఎంపిక



మాట్లాడుతున్న జిఎం శేఖర్

**గోరంట్ల, ఏప్రిల్ 18 ప్రభాతవార్త :** కర్నాటక రాష్ట్రం చిక్కబల్లాపూర్ అసెంబ్లీ ఎన్నికల ఇన్‌చార్జ్‌గా బిజెపి రాష్ట్ర కార్యవర్గసభ్యులు, కేంద్ర సెన్సార్‌బోర్డు మెంబర్ జిఎం శేఖర్‌ను బిజెపి జాతీయ పార్టీ నియమిస్తూ మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. బిజెపి అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వహించి చిక్కబల్లాపూర్ బిజెపి అభ్యర్థి డాక్టర్ సుధాకర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించే విధంగా శక్తివంచన లేకుండా నా వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన తెలియచేశారు.

## పశువుల కబాబ్ దుకాణాలపై ఫుడ్ఇన్‌స్పెక్టర్ తనిఖీ

**-రెండు కేసులు నమోదు**



తనిఖీ చేస్తున్న దృశ్యం

**గోరంట్ల, ఏప్రిల్ 18 ప్రభాతవార్త :** పట్టణంలోని కాయగూరల మార్కెట్ రోడ్డులో వున్న పశువుల కబాబ్ దుకాణాలపై ఫుడ్ సేఫ్టీ ఇన్‌స్పెక్టర్ తస్లీమ్ ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. మంగళవారం మార్కెట్‌రోడ్‌లోని లక్ష్మీకబాబ్ సెంటర్, ఫిరోజ్ కబాబ్ సెంటర్లలో పశువుల కబాబ్‌ల తయారీలో మళ్లీ మళ్లీ వేయించిన నూనెను ఉపయోగిస్తున్నారని వాటిని శాంపిల్స్ తీసుకుని రెండు కేసులు నమోదు చేసినట్లు ఫుడ్ ఇన్‌స్పెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా ఫుడ్ సేఫ్టీ ఇన్‌స్పెక్టర్ తస్లీమా మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యానికి హాని కలిగించే విధంగా కబాబ్ విక్రయాలు జరిపితే చర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు. శాంపిల్స్ సేకరించి ల్యాబ్‌కు పంపుతున్నట్లు ఆమె తెలిపారు.

## ఘనంగా గుంతపల్లిలో గంగమ్మజాతర



ఊరేగింపుగా జ్యోతులు మోస్తున్న మహిళలు

**గోరంట్ల, ఏప్రిల్ 18 ప్రభాతవార్త :** మండలంలోని పుట్టగుండ్లపల్లి పంచాయతీ గుంతపల్లి గ్రామంలో గ్రామ ప్రజలు గంగమ్మ జాతరను ఘనంగా నిర్వహించారు. బెంగుళూరు వయా పుట్టపర్తి రోడ్డు గుంతపల్లి వద్ద వెలసిన గంగమ్మ దేవాలయం వద్ద గుంతపల్లి గ్రామసర్పంచు నరిసిరెడ్డి, ఎంపిటిసిఓబులరెడ్డిల ఆధ్వర్యంలో మంగళవారం గ్రామ ప్రజలు ప్రత్యేక పూజలతో పాటు భారీ ఎత్తున మహిళలు జ్యోతులతో గ్రామం నుండి గంగమ్మ దేవాలయం వరకు ఊరేగింపుగా వెళ్లి భక్తిశ్రద్ధలతో పూజా కార్య క్రమాలను నిర్వహించారు. అదేవిధంగా గ్రామదేవత గంగమ్మ జాతరకు ఇతర గ్రామాల నుండి భారీ ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## గుత్తికోటలో చలివేంద్రం ఏర్పాటు



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

**గుత్తి, ఏప్రిల్ 18 ప్రభాతవార్త :** పట్టణంలో చారిత్రక నేపథ్యంలో కలిగిన గుత్తికోట దిగువ ప్రాంతంలో కోట సంరక్షణ సమతి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని అర్బన్ సిఐ వెంకటరామిరెడ్డి, సబ్‌జైలు సూపరింటెండెంట్ మహేశ్వరుడులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యాటకులకు సౌకర్యవంతంగా చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం హర్షనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ చైర్మన్ విజయభాస్కర్‌చౌదరి, టౌన్‌బ్యాంకు డైరెక్టర్ రామ్మోహన్, నాగరాజు, కోట సంరక్షణ సమితి చిరంజీవి, జిలాన్, దేవేంద్రరాయల్, పురావస్తుశాఖ సిబ్బంది చైతన్య, శ్రీరాములు, తదితరులు పాల్గొన్నారు.

## రైతులు పొలానికి సారవంతమైన మట్టిని తోలించుకోండి

**- ట్రాక్టర్ మట్టికి బాడుగ 30 రూపాయలు చెల్లించండి**

**- రిటైర్డ్ మేనేజర్ కళ్లప్ప**



కురుసాంగనపల్లి, కసాపురం చెరువుల్లో మట్టిని తోలడం ప్రారంభించిన దృశ్యం

**అగళి, ఏప్రిల్ 18 ప్రభాతవార్త :** కర్ణాటక రాష్ట్రం శిరలో మధర్ అనే స్వచ్ఛంద సంస్థ రైతులకు తమ పొలాలకు సారవంతమైన మట్టిని తోలించాలన్న ఉద్దేశ్యంతో ఆ సంస్థ అక్కడ పని చేసింది. ప్రస్తుతం మదర్ అనే స్వచ్ఛంద సంస్థ ఆంధ్రరాష్ట్రం అగళి మండలంలోకి ఎంటర్ అయి ఈ పనులను ప్రారంభించింది. కసాపురం, కురుసాంగనపల్లి తదితర చెరువుల్లో రైతులకు సారవంతమైన మట్టిని తోలే కార్యక్రమాన్ని రిటైర్డ్ సింగిల్ విండో బ్యాంకు మేనేజర్ ట్రెజరర్ కళ్లప్ప, కార్యదర్శి విజయ్‌భాస్కర్, పిఓ ఆరాధ్య ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. మధర్ స్వచ్ఛంద సంస్థకు చైర్మన్‌గా నారాయణ వ్యవహరిస్తున్నారని తెలిపారు. ఈకార్యక్రమంలో సర్పంచు క్రిష్ణప్ప సైతం పాల్గొన్నారు. మంచి ఉద్దేశ్యంతో స్వచ్ఛందసంస్థ ప్రారంభించిన రైతులపొలాలకు మట్టినితోలే కార్యక్రమాన్ని రైతులంతా సద్వినియోగం చేసుకోవాలని కళ్లప్ప ఆకాంక్షించారు. రాబోవు రోజుల్లో మరికొన్ని ప్రాంతాల్లో విస్తరించనున్నట్లు తెలిపారు.

## వీధి దీపాలు లేక అంధకారంలో వీధులు



వీధి దీపాలు లేక అంధకారంలో ఉన్న ప్రధాన రహదారి

**పుట్టపర్తిటౌన్, ఏప్రిల్ 18, ప్రభాతవార్త :** జిల్లా కేంద్రమైన పుట్టపర్తిలోని గోకులం ప్రధాన రహదారిలో గత నాలుగు రోజులుగా వీధి దీపాలు వెలగక అంధకారమైంది. ఇక్కడే కలెక్టర్ కార్యాలయం ఉంది. ఆర్‌టిసి డిపో ఉంది. ప్రధాన రహదారిపైనే వీధి దీపాలు వెలగక పోవడంతో అంధకారంలోనే గోకులం వాసులు గడపాల్సి వస్తోంది. కలెక్టర్ కార్యాలయం ఉన్న ప్రధాన రహదారిలోనే వీధి దీపాలు వెలగక పోవడం పట్ల సంబంధిత అధికారుల నిర్లక్ష్యం కనిపిస్తోందని, చీకటిలోనే మగ్గుతున్నామని గోకులం వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మున్సిపల్ అధికారులు ఇప్పటికైనా స్పందించి వీధి లైట్లు వెలిగే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## అగ్నిప్రమాదాలపై సత్యం ఫిల్లింగ్ స్టేషన్‌లో అవగాహన

**-మంటలు ఆర్పే విధానాన్ని డెమో ద్వారా వివరించిన సిబ్బంది**



అగ్నిప్రమాదాలపై అవగాహన కల్పిస్తున్న విపత్తు నివారణ, అగ్నిమాపకశాఖ అధికారి ఎ.భీమలింగయ్య, సిబ్బంది

**ఉరవకొండ, ఏప్రిల్ 18 ప్రభాతవార్త :** ఈనెల 14వ తేదీ నుండి ప్రారంభమైన అగ్నిమాపక శాఖ వారోత్సవాల్లో భాగంగా మంగళవారం పట్టణంలోని జాతీయ రహదారికి పక్కనగల సత్యం ఫిల్లింగ్ స్టేషన్‌లో విపత్తు నివారణ, అగ్నిమాపకశాఖ అగ్నిప్రమాదా లపై ఫిల్లింగ్ స్టేషన్ సిబ్బంది, వినియోగదారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించింది. పెట్రోల్ బంకులవద్ద అగ్నిప్రమాదాలు జరిగినపుడు మంటలను ఎలా అదుపుచేయాలి, ప్రమాదంలో చిక్కుకున్న వారిని సురక్షితం గా ఎలా బయటకు తీసుకురావాలో ప్రయోగాత్మకంగా డెమో ద్వారా వివరించారు. ఈ సందర్భంగా అగ్నిమాపకశాఖ అధికారి ఎ.భీమలింగయ్య మాట్లాడుతూ ప్రతి పెట్రోల్ బంకులోనూ అగ్నిమాపక వ్యవస్థ పటిష్టంగా ఉండాలని అప్పుడే ప్రమాదాలు సంభవించినపుడు ఆస్తి, ప్రాణ నష్టాలను నివారించవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో విపత్తు నివారణ, అగ్నిమాపక సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## కోవిడ్ పట్ల జాగ్రత్తలు కొనసాగించడం తప్పనిసరి

**-అవగాహన కార్యక్రమం, ర్యాలీలో ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లు**



గ్రామంలో అవగాహణ ర్యాలీ నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు

**ఉరవకొండ, ఏప్రిల్ 18 ప్రభాతవార్త :** కోవిడ్-19 పట్ల ప్రతిఒక్కరూ జాగ్ర త్తలు పాటించడం తప్పనిసరని ఎన్ఎస్ఎస్ వాలం టీర్లు ప్రజలను కోరారు. మండల పరిధిలోని బూదగవి గ్రామంలో ఉరవకొండలోని మహాత్మా డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో జరుగుతున్న ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరంలో భాగంగా మంగళవారం వాలంటీర్లు గ్రామంలో కోవిడ్ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎవరైనా కోవిడ్ లక్షణాలతో బాధపడుతుంటే నిర్లక్ష్యం చేయకుండా వైద్యులను సంప్రదించి చికిత్స పొందాలని లేకుంటే ప్రాణాపాయ పరిస్థితులు ఎదురవుతాయన్నారు. అనంతరం వాలంటీర్లు గ్రామంలో ఇంటింటి నిరుద్యోగ, ఉపాధి సర్వే చేపట్టారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ యం.బసవరాజు, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డా॥కె.కె.ప్రసాద్, కళాశాల కరస్పాండెంట్ షాజహాన్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు కె.సత్యనారాయణ, ఇషాక్ తదితరులు పాల్గొన్నారు.



ఇంటికెళ్లి నిరుద్యోగ సర్వే నిర్వహిస్తున్న వాలంటీర్ల దృశ్యం

## ఘనంగా పాలిటెక్నిక్ కళాశాల వార్షికోత్సవం

**-ముఖ్య అతిధులుగా హాజరైన ఏపీ ట్రాన్స్‌కో ఇంజనీర్లు**




వార్షికోత్సవ వేడుకలోల పాల్గొన్న కళాశాల అధికారులు, ముఖ్య అతిధులు

**ఉరవకొండ, ఏప్రిల్ 18 ప్రభాతవార్త :** మండల పరిధిలోని చిన్నముష్టూరు గ్రామంలోగల ప్రభుత్వ పాలిటె క్నిక్ కళాశాలలో వార్షికోత్సవ వేడుకలు మంగళవారం కళాశాల ప్రిన్సిపాల్ కె.అశ్రాఫ్ అలీ అధ్యక్షతన జరుగగా ఏపీ ట్రాన్స్‌కో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఏ.వి.గిరిధర్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వై.జిలాన్‌బాషా ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎ.వి.గిరిధర్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి 6 నెలలు పరిశ్రమలలో శిక్షణ పొందుతున్నపుడు సమయాన్ని వృధా చేసుకోకుండా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తాను ఐఐటీ ఖరగ్‌పూర్‌లో చదువుతున్నపుడు తాను నేర్చుకున్న టెక్నాలజీ ఎంతో ఉపయోగపడుతుం దని, ప్రతి విద్యార్థి కూడా కొత్త అంశాలను నేర్చుకోవడానికి సముఖత చూయించాలన్నారు. వై.జిలాన్‌బాషా మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఒక సముచిత స్థానాన్ని ఏర్పరుకోవాలని కోరారు. ప్రిన్సిపాల్ కె.అశ్రాఫ్ అలీ మాట్లాడుతూ కళాశాల ప్రగతి నివేదికను వివరించారు. ట్రిపుల్ యియియి శాఖాధిపతి వై.సురేష్‌బాబు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి కళాశాలలోవున్న వనరులను సద్వినియోగం చేసుకోవాల్సిందని కోరారు. సివిల్ ఇంజనీరింగ్ శాఖాధిపతి డా॥ఎన్.సులోచన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి వివిధ రకాల పరిస్థితులకు అనుకూలంగా జీవితాన్ని గడపాలని కోరారు. జనరల్ సెక్షన్ అధికారి ఎస్.అలీహాప్ హుసేన్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి తల్లిదండ్రుల సేవలను మరిచిపోరాదని, గురువులకు ప్రత్యేక గౌరవాన్ని ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎంపిడిఓ కార్యాలయాన్ని తనిఖీ చేసిన డిప్యూటీ సీఈఓ



ఎంపిడిఓ కార్యాలయాన్ని తనిఖీ చేసిన డిప్యూటీ సీఈఓ

**రామగిరి, ఏప్రిల్ 18 ప్రభాతవార్త :** మండల పరిషత్ కార్యాలయాన్ని డిప్యూటీ సీఈఓ అమృతరాజ్ మంగళవారం తనిఖీ చేశారు. ఆయన కార్యాలయానికి వెళ్లి సిబ్బంది హాజరు శాతాన్ని పరిశీలించారు. అనంతరం ఎంపిడిఓ ఆజాద్‌తో మండల అభివృద్ధి పనులపై సమీక్షించారు. రికార్డులను తనిఖీ చేశ్యారు. సచివాలయ సిబ్బంది హాజరు శాతం రికార్డులను పరిశీలించారు.

05ATP18_05ATP18.qxd 19-04-2023 AM 12:10 Page 1



# మండలంలో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం



ప్రభుత్వ పథకాలు వివరిస్తూ జగనన్న మా భవిష్యత్తు స్టిక్కర్లును అతికిస్తున్న కుర్లి జయచంద్రారెడ్డి



మైనార్టీ మహిళకు రంజాన్ తోఫాకు వస్త్రాలను అందజేస్తున్న కుర్లీజయచంద్రారెడ్డి

నల్లచెరువు, ఏప్రెల్ 18, ప్రభాతవార్త:
ఆంధ్రరాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం కదిరి ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్దారెడ్డి ఆదేశాను మేరకు మండల పరిధిలోని తవళంమర్రి పంఛాయతీలోని కడపలవాండ్లపల్లి నందు మంగళవారం నిర్వహించారు. గత ప్రభుత్వానికి ప్రస్తుత ప్రభుత్వానికి గత తేడాను వివరిస్తూ అనంతరం టోల్‌ఫ్రీ నెంబర్ 82960 82960 నెంబర్‌కు మిస్డ్‌కాల్ ఇప్పించడం జరిగింది. మూడు నిమిషాల్లో తిరిగి వారికి మన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సందేశాన్ని వినిపించడం జరిగింది.
రంజాన్ పండుగను సుఖసంతోషాలతో జరుపుకోవాలని ఎమ్మెల్యే పివి సిద్దారెడ్డి ఆదేశాల మేరకు కడపలవాండ్లపల్లిలోని మూడు మైనార్టీ కుటుంభాలకు రంజాన్ తోఫాను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సచివాలయ కన్వీనర్ బోలే సుధాకర్, వాలంటీర్‌లు భాగ్యమ్మ, గృహసారథులు, వై. లక్ష్మీదేవి, అనిత, మోహన్, నాగభూషణ, వైసిపి కార్యకర్తలు శ్రీనివాసులు, రామచంద్ర, బాబు, నాగమల్లిరెడ్డి, ఆర్. వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి సూర్యప్రతాప్‌రెడ్డి 18వ వర్ధంతి





సూర్యప్రతాప్‌రెడ్డి సమాధి వద్ద నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యేలు కేతిరెడ్డి పెద్దారెడ్డి, కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి

యల్లనూరు, ఏప్రిల్ 18 ప్రభాతవార్త
ధర్మవరం మాజీ ఎమ్మెల్యే దివంగత కేతిరెడ్డి సూర్యప్రతాప్‌రెడ్డి 18వ వర్ధంతి మండలంలోని తిమ మ్మంపల్లి గ్రామంలో మంగళవారం ఘనంగా జరి గింది. ఈ సందర్భంగా ఆయన సోదరుడు తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి, ఆయన కుమారుడు ధర్మవరం ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరా మిరె డ్డితో పాటు కేతిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి, కుటుంబ సభ్యులు సూర య్రప్రతాప్‌రెడ్డి సమాధి వద్దకు చేరుకుని పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. వర్ధంతి సందర్భంగా పెద్దఎత్తున నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, స్నేహితులు, బంధువులు తరలివచ్చారు. వర్ధంతికి హాజరైన వారిని కుటుంబ సభ్యులు ఆహ్వానించారు. అనంతరం హాజరైన వారికి అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్య క్ర మంలో వైకాపా నాయకులు దేవన రామాంజులరెడ్డి, సింగిల్ విండో అధ్యక్షుడు కిరణ్‌కుమార్, పేర్ల నాగేశ్వర్‌రెడ్డి, అనుపురి సుబ్బయ్య, రవి, జనార్థన్, అన్సర్, తదితరులు పాల్గొన్నారు.

# వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు పాటించాలి - డాక్టర్ సాయినాగశ్రీ



ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

యల్లనూరు, ఏప్రిల్ 18 ప్రభాతవార్త
వేసవి కాలంలో ప్రతి ఒక్కరు తగిన జాగ్రత్తలు పాటిస్తే వడదెబ్బ తగలకుండా వుండేందుకు అవకాశం వుంటుందని తిమ్మంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సాయినాగశ్రీ పేర్కొన్నారు. వడదెబ్బపై మండలంలోని వెంకటాంపల్లి గ్రామంలో ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ వేసవికాలంలో ప్రజలు సాధ్యమైనంతవరకు ఎండలో తిరగడం తగ్గించుకోవాలన్నారు. ప్రజలు వడదెబ్బకు గురికాకుండా తగిన జాగ్రత్తలు పాటిస్తే ఆరోగ్యంగా వుంటా రన్నారు. వడదెబ్బ సోకినప్పుడు మనిషి శరీరంలో ఉష్ణోగ్రత పెరుగు తుంద న్నారు. ప్రజలు ఎక్కువగా ఎండలో వున్నప్పుడు సూర్యకిరణాల ప్రభావంతో మనిషిలో ఉష్ణోగ్రత పెరుగుతుందన్నారు. దీంతో వడదెబ్బకు గురయ్యే ప్రమాదం వుంటుందన్నారు. వడదెబ్బకు గురైనప్పుడు సొమ్మసిల్లి పోవడం, మతిస్థిమితం కోల్పోవడం, వాంతులు, గుండెదడ, చమటలు పట్టడం, చర్మం ఎర్రబడడం, తలనొప్పి రావడం, తీవ్ర బలహీనంగా వుండడం, కళ్లు తిరగ డం, కండరాల నొప్పి, మాట సరిగా రాకపోవడం వంటి లక్షణాలతో పాటు కొన్ని సందర్భాల్లో ఫిట్స్ కూడా వచ్చే ప్రమాదం వుంటుం దన్నారు. ప్రజలు వడదెబ్బకు గురికాకుండా వుండేందుకు ఎక్కు వ సమయం ఎండలో వుండరా దన్నారు. నీరు అధికంగా సేవిం చాలన్నారు. కాటన్ దుస్తులు ధరించాలన్నారు. మజ్జిగ, చెరకు రసం రెండు మూడు మార్లు తీసుకోవాలన్నారు. మాంసం, చికెన్, కాఫీ తీసుకోరాదన్నారు. ముఖ్యంగా చల్లగా వున్న పదార్థాలనే ఎక్కువగా తీసుకోవాలన్నారు. సాధ్యమైనంత వరకు వడదెబ్బకు గురికాకుండా తగిన జాగ్రత్తలు పాటించాలని డాక్టర్ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార య్రక్రమంలో ఆరోగ యసిబ్బంది పాల్గొన్నారు.

# వేపరాల గ్రామంలో దేవరెద్దు మృతి



దేవరెద్దును మోసుకెలుతున్న గ్రామస్తులు

గాండ్లపెంట, ఏప్రెల్ 18, ప్రభాతవార్త:
మండలంలోని వేపరాల గ్రామం తిరుమలదేవర ఆస్థానానికి చెందిన దేవరెద్దు మంగళవారం తెల్లవారుజామున మృతి చెందింది. దేవరెద్దు మరణవార్త విన్న పరిసర గ్రామ ప్రజలు పెద్దఎత్తున తిరుమలదేవర ఆలయం వద్దకు చేరుకున్నారు. ముఖ్యంగా గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న దేవరెద్దు మంగళవారం శివైఖ్యం చెందింది. దీనితో ఆలయ పూజారులు, గ్రామస్తులు మృతి చెందిన దేవరెద్దును ప్రత్యేకంగా అలంకరించి ఊరేగింపుగా మోసుకెళ్ళి చెరువు ముందర తండా సమీపంలోని మాలి వద్ద ఖననం చేశారు. అనంతరం భక్తిశ్రద్దలతో పరిసర గ్రామాల ప్రజలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అత్యంత మహిమాన్వితమైన తిరుమల దేవర ఎద్దు మృతి చెందడం పట్ల ఈ ప్రాంత ప్రజలు తీవ్ర ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారులు, పరిసర గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు - ఎంపిడిఓ పోలప్ప



రికార్డులను పరిశీలిస్తున్న ఎంపిడిఓ, ఎంఈఓ

ఓబుళదేవరచెరువు, ఏప్రిల్ 18, ప్రభాతవార్త : ప్రభుత్వ ఉద్యోగులు తమ విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే శాఖా పరమైన చర్యలు తప్పవని ఎంపిడిఓ పోలప్ప హెచ్చరికలు జారీ చేశారు. మండలంలోని జెర్రికుంటపల్లి ప్రాథమిక పాఠశాలను మంగళవారం మండల విద్యాశాఖ అధికారితో కలసి ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోని రికార్డులను క్షణ్ణంగా పరిశీలించారు. అదే విధంగా విద్యాప్రమాణాలపై విద్యార్థులకు పాఠ్యాంశంలోని ప్రశ్నలను అడిగి తెలుసుకుని అసంతృప్తి వ్యక్తం చేశారు. పాఠశాల ఉపాధ్యాయుడి ఆలసత్యంపై ఆగ్రహం వ్యక్తం చేసి సంజాయిషీ ఇవ్వాల్సిందిగా ఆదేశాలు జారీ చేశారు. అనంతరం ఎంపిడిఓ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులు విధులను అంకితభావంతో పనిచేసి ప్రభుత్వ లక్ష్యాన్ని నెరవేర్చాలని ఈ సందర్భంగా పేర్కొనా న్నరు.

# చలివేంద్రాన్ని ప్రారంభించిన జెడ్‌పిటిసి కురువ రమణమ్మ



చలివేంద్రాన్ని ప్రారంభించిన దృశ్యం

తాడిపత్రిరూరల్, ఏప్రిల్ 18 ప్రభాతవార్త
పట్టణ సమీపంలోని గన్నెవారి పల్లికాలనీలో వైసిపి జెడ్‌పిటిసి కురువ రమణమ్మ, కురువ రామ శేఖర్‌ల ఆధ్వర్యంలో మంగళ వా రం చలివేంద్రాని న్న ప్రారంభిం చారు. మొదటి రోజు సందర్భంగా ప్రజలకు మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార య్రక్రమంలో కౌన్సిలర్ రంగ నాథరెడ్డి, ఉమ్మడి గురుప్ర సాద్‌రె డ్డి, నరసింహారెడ్డి, చవ్వా రాజశేఖ ర్‌రెడ్డి, పద్మనాభరెడ్డి, శేఖర్‌రెడ్డి, పేరం ప్రతాప్‌రెడ్డి, తిమ్మేపల్లి నాగార్జునరెడ్డి, గడ్డం పరమేష్, ప్రభాకర్‌రెడ్డి, శివరా మయ్య, ట్రాక్టర్ శివ, రాజారెడ్డి, వరప్రసాద్, డిష్ రాజశేఖర్‌రెడ్డి, సదానంద, వైసిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# గన్నెవారిపల్లికాలనీలో మా నమ్మకం నువ్వే జగన్



కార్యక్రమంలో పాల్గొన్న జెడ్‌పిటిసి రమణమ్మ

తాడిపత్రిరూరల్, ఏప్రిల్ 18 ప్రభాతవార్త
పట్టణ సమీపంలోని గన్నెవారిపల్లికాలనీలో మంగళవారం జెడ్‌పిటిసి కురువ రమణమ్మ, కురువ రామశేఖర్‌ల ఆధ్వర్యంలో మా నమ్మకం నువ్వే జగన్ కార్య క్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భం గా వారు కాలనీలోని ప్రతి గడపకు వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నా యా ప్రభుత్వ పనితీరు ఎలా వుంది అని తెలుసుకుని వారి అంగీకారం మేరకు స్టి క్కర్లు ఇంటికి అతికించడంతో పాటు జగనన్న క్యాలెండర్‌ను అందచేశారు. ఈ కార్యక్రమంలో గణేష్‌రెడ్డి, శ్రావణ్‌రెడ్డి, దినేష్, వాలంటీర్లు పాల్గొన్నారు.

# వస్త్రదానం చేసిన మాజీ సింగిల్ విండో డైరక్టర్



చీరలు పంపిణీ చేస్తున్న ఆరీఫ్ కుటుంబ సభ్యులు

ఓబుళదేవరచెరువు, ఏప్రిల్ 18, ప్రభాతవార్త : పవిత్ర రంజాన్ సందర్భంగా టిడిపి నాయకుడు, మాజీ సింగిల్ విండో డైరక్టర్ మందోజి ఆరీఫ్‌ఖాన్ వస్త్రదానం చేశారు. మండల కేంద్రంలోని ఆరీఫ్‌కాన్ నివాసంలో మంగళవారం పలువురికి చీరలు పంపిణీ చేశారు. రంజాన్ మాసంలో దానధర్మాలు చేయడం ద్వారా అల్లా యెక్క దీవెనలు ఉంటాయన్నారు. ప్రతి ఒక్కరు సేవాభావం అలవర్చుకుని తమకు ఉన్నంతో ధాన ధర్మాలు చేయాలని ఆరీఫ్ కోరారు.

# టోర్నీలో పోలీస్ జట్టు విజయం

యల్లనూరు, ఏప్రిల్ 18 ప్రభాతవార్త
మండల కేంద్రంలోని యువకులు గండికోట వినోద్‌కమార్ జ్ఞాపకార్థం క్రికెట్ టోర్నీ నిర్వహించారు. ఇందులో భాగంగా మంగళవారం జరిగిన మూడవ లీగ్‌మ్యాచ్‌లో పోలీస్ జట్టు, యల్లనూరు జట్టు తలపడ్డాయి. మొదట బ్యాటింగ్ చేసిన పోలీసు జట్టు నిర్ణీత 10 ఓవర్లలో 104 పరుగులు చేసింది. అనంతరం బ్యాటింగ్ చేసిన యల్లనూరు జట్టు 10 ఓవర్లలో 65 పరుగులు మాత్రమే చేసింది. దీంతో పోలీసు జట్టు విజయం సాధించి సెమీఫైనల్‌కు చేరుకుంది.

# రహదారికి అడ్డుగా ఉన్న ముళ్లకంపల తొలగింపు

యల్లనూరు, ఏప్రిల్ 18 ప్రభాతవార్త
మండల కేంద్రంలోని పాతపేట వెలుగు కార్యాలయం నుండి నాయిబ్రాహ్మణుల కాలనీకి వెళ్లే రహదారిలో ముళ్లకంపలు ఎక్కువగా పెరడంతో కాలనీవాసులు ఇబ్బందులకు గురయ్యేవారు. అధికారులకు తెలిపినప్పటికి పంచాయతీ వారు స్పందించకపోవడంతో ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి అనుచరుడు పేర్ల నాగేశ్వర్‌రెడ్డి తన సొంత ఖర్చుతో జెసిబి సాయంతో ముళ్లకంపలు తొలగించారు. దీంతో కాలనీవాసులు ఆయనకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేశారు.

# కమలపాడులో జగనన్నే మా భవిష్యత్తు



జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

యాడికి, ఏప్రిల్ 18 ప్రభాతవార్త
మండలంలోని కమలపాడు సచివాలయం పరిధిలోని చింతలా యపల్లి, బోయరెడ్డిపల్లి గ్రామాల్లో మంగళవారం జగనన్నే మా భవి ష్యత్తు, నువ్వే మా నమ్మకం జగన్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందు తున్నా యా ప్రభుత్వ పని తీరు ఎలా వుంది అని తెలుసుకుని స్టి క్కర్లు అతికించి క్యాలెండర్లను అందచేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయం కన్వీనర్లు రామిరెడ్డి, మిద్దె జయుడు, వైస్ ఎంపిపి చెన్నప్ప, హరీష్‌కుమార్‌రెడ్డి, జెసిఎస్ మండల ఇన్‌చార్జ్ శివప్రసాద్, వాలంటీర్లు శ్రీనివాసులు, మంజుల, ఉషారాణి, తదితరులు పాల్గొన్నారు.

# సింగిల్ విండో అధ్యక్షురాలిగా ముసల్‌రెడ్డి గారి సుశీలమ్మ



మండల సింగిల్ విండో అధ్యక్షురాలిగా ప్రమాణ స్వీకరం చేస్తున్న ముసల్‌రెడ్డి గారి సుశీలమ్మ

నంబులపూలకుంట, ఏప్రెల్ 18, ప్రభాతవార్త:
ఎన్‌పికుంట మండల సింగిల్ విండో అధ్యక్షురాలిగా ముసల్‌రెడ్డి గారి సుశీలమ్మ మంగళవారం ప్రమాణస్వీకారం చేశారు. ఆమెతో పాటు డైరెక్టర్లుగా ఎదురుదొన గ్రామానికి చెందిన ఆదెప్పనాయుడు, మర్రికొమ్మదిన్నె గ్రామానికి చెందిన ఇమాంసాబ్‌లు ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సహకార సంఘం తరుపున రైతులకు న్యాయం చేస్తామన్నారు. తమకు ఈ అవకాశం కల్పించిన స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్దారెడ్డికి, మండల ఎంపిపి ఈటో రాముకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం సంబంధిత అధికారులతో నియామక పత్రాలు అందుకున్నారు. వైఎస్సార్ కూడలి వద్ద గల వైస్‌రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి కేశవరెడ్డి, పారిశ్రామికవేత్త హరీష్‌రెడ్డి, ఎంపిటిసిలు సరస్వతి, తిమ్మారెడ్డి, కోఆప్షన్ సభ్యులు సుబహాన్, సర్పంచ్ విష్ణుమూర్తి, జేసిఎస్ కన్వీనర్ ఆదినారాయణరెడ్డి, నాయకులు నారాయణస్వామి, మాధవరెడ్డి, కలాం, పుల్లా రెడ్డి, మాజీ ఎంపిపి సోమిరెడ్డి, కేశవరెడ్డి, సాంబ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పాఠశాల వార్షికోత్సవం



విధ్యార్థులకు మెడల్స్ ప్రదానం చేస్తున్న మండల విద్యాశాఖ అధికారి

గాండ్లపెంట, ఏప్రెల్ 18, ప్రభాతవార్త:
మండల పరిధిలోని గజ్జలవారిపల్లిలో ఉన్న ప్రాథమిక పాఠశాలలో మంగళవారం ఘనంగా పాఠశాల వార్షికోత్స వాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాశాఖాధికారి బి.కృష్ణానాయక్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈ విద్యా సంవత్స రంలో పాఠశాలలో నిర్వహించిన అన్ని పరీక్షలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఏంఈఓ, ప్రధానోపాధ్యాయులు సురేష్‌బాబు చేతుల మీదుగా మెడల్స్ ప్రధానం చేశారు.
అదేవిధంగా వివిధ అంశాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. అనంతరం ఎంఈఓ మాట్లాడుతూ పాఠశాలలో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం వల్ల విద్యార్థులతో నూతన ఉత్తేజం కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు షబ్బీర్ భాషా, రామ్మోహన్, పద్మావతమ్మ, పాఠశాల కమిటీ చైర్మెన్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# అల్లారఖా వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో స్వర్ణకారులకు ఆర్థికసాయం



నగదు, తోఫా అందచేస్తున్న అయూబ్

తాడిపత్రిఅర్బన్, ఏప్రిల్ 18 ప్రభాతవార్త
అల్లా రఖా వెల్ఫేర్ సొసైటీ ఆధ్వ ర్యంలో మంగళవారం పట్టణం లోని ఇరువురు స్వర్ణకారులకు సొసైటీ అధ్యక్షులు కలైగర్ మహమ్మద్ అయూబ్ ఆర్థికసాయం అందచేశా రు. ఇందులో భాగంగా చింతలప్ప వీధికి స్వర్ణకారుడు ఇస్మాయిల్ అనారోగ్యంతో బాధపడుతున్న విష యాన్ని తెలుసుకుని 5 వేల రూపా యల నగదుతో పాటు రంజాన్ తోఫా కిటక్‌ను అందచే శారు. అదేవిధంగా నవరంగ్‌టాకీస్ వీధికి చెందిన స్వర్ణకారుడు మహబూబ్ బాషకు అందచేశారు. ఈ సందర్భంగా అయూబ్ మాట్లాడుతూ ఈ సేవాట్రస్ట్ పేదవారికి, కుల మతాలకు అతీతంగా ఉపయోగపడుతుందన్నారు. పేదవారికి సాయం చేయడంలో చాలా తృప్తిగా వుందన్నారు. ఈ కార్యక్రమంలో అయూబ్‌బాష, నజీర్‌బాష, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# అనాధ పిల్లలకు అన్నదానం



పిల్లలకు భోజనం వడ్డించిన దృశ్యం

తాడిపత్రిఅర్బన్, ఏప్రిల్ 18 ప్రభాతవార్త
పట్టణంలోని శ్రీనివాస పురంలోని సౌభాగ్యసింధు ఆశ్రమంలోని అనాథ పిల్లలకు మంగళవారం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. రుద్రశక్తి అర్బన్ రూరల్ డవలప్ మెంట్ సొసైటీ వ్యవస్థాపకులు భీమిరెడ్డి శివప్రసాద్‌రెడ్డి జన్మదినం సందర్భంగా ఈ అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో భీమిరెడ్డి వెంకటరామిరెడ్డి, సుజాత, పురందేశ్వర్‌రెడ్డి, రామ్మూర్తి, రవీంద్రనాథ్, తదితరులు పాల్గొన్నారు.

